# కాంగ్రెస్‌తోనే పేదల సొంతింటి కల సాకారం




ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 04 ఆగస్టు, 2025 | పేజీలు :06

## బనకచర్ల ప్రాజెక్టును

# అన్ని దశల్లో అడ్డుకుంటాం



**నారాయణపూర్ రిజర్వాయర్ భూసేకరణ నిధులు మంజూరు చేస్తాం**

**నూతన రేషన్‌కార్డులను పంపిణీ చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్**

**ప్రజాపక్షం/రామడుగు/శంకరపట్నం:** 3 కోట్ల 17 లక్షల మంది ప్రజలకు నెలకు 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం రామడుగు, శంకరపట్నం మండలంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిలతో కలిసి పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపూర్ రిజర్వాయర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి భూ సేకరణ చేసేందుకు అవసరమైన నిధులను ఆగస్టు నెలలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గోదావరి నది జిల్లాలో చొప్పదండి నియోజకవర్గానికి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తుందని ఏపి మంత్రి నారా లోకేష్ ప్రకటించారని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రిగా తాను బనకచర్ల ప్రాజెక్టు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చస్త్రశారు. మిగులు జలాలపై తెలంగాణ రాష్ట్రానికి ఉన్న వాటా ముందుగా తేలాలన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై గోదావరి వాటర్ మేనేజ్‌మెంట్ బోర్డు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, సిడబ్ల్యూసి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ అభ్యంతరాల మేరకు ఆ ప్రతిపాదనను తిరస్కరించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యంలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో గోదావరి జలాల ట్రిబ్యునల్, ఏపి పునర్విభజన చట్టంకు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపి చూస్తుందని, దీనిని అన్ని వేదికలలో న్యాయపరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందన్నారు. దేశంలోని 28 రాష్ట్రాలలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో 84 శాతం జనాభాకు ఉచితంగా సన్నబియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజాప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గ పరిధిలో 3 మండలాల్లో అదనంగా 5 వేల కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి అదనంగా 12133 మంది పేదలకు రేషన్ అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం అర్హులందరికీ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లై ఎండి చౌహాన్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.

## వెల్దుర్తిలో అర్ధరాత్రి కుడా

# అగని మట్టి దందా!



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల మండలంలో మట్టి, ఇసుక, భూముల కబ్జాలు లాంటి అక్రమ దందాలకు కొదవ లేదూ అనే చెప్పాలి.

జగిత్యాల మండలం వెల్దుర్తి గ్రామంలో మట్టి దందా అర్ధరాత్రి ఐన ఆగడం లేదని తమ సొంత భూమిలోని మట్టిని తవ్వి రవాణా చేస్తున్నట్టుగా ప్రభుత్వ భూములను, గుట్ట బోరులను తవ్వి మట్టిని అక్రమ రవాణా చేస్తూ గ్రామానికి చెందిన కొందరు దళారులు కలిసి లక్షల్లో సంపాదిస్తున్నారు అని వెల్దుర్తి గ్రామ ప్రజలు చెప్తున్నారు. దాదాపుగా చాలా రోజుల నుంచి అక్రమ మట్టి దందా జేసిబి టిప్పర్, ట్రాక్టర్ లతో సమయం సందర్భం లేకుండా నడుస్తున్న గ్రామ పంచాయతీ అధికారులు, సంబధిత అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిచండంతో వారికి అడ్డు చెప్పేవారు లేక వారు ఆడింది ఆట పడింది పాటగా నడుస్తుందని గ్రామస్తులు తెలిపారు.

ఇకనైనా జగిత్యాల జిల్లా, మండల రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి వెల్దుర్తిలో గ్రామంలో ఉదయం నుంచి మొదలుకొని అర్ధరాత్రి ఐన అగాని మట్టి దందాను కొనసాగిస్తున్న దళారులను పట్టుకొని కఠినచర్యలు తీసుకోని మరోసారి అక్రమ దందాలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే అభివృద్ధి

**టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్**

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ వచ్చాకే అభివృద్ధి అవుతుందని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. జనహిత పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఆర్మూర్‌లో పాదయాత్ర చేసిన తర్వాత పీవీఆర్ గార్డెన్‌లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంఓ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాకే మెరుగైన అభివృద్ధి జరుగుతుందన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తుందని, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత 200ర యూనిట్ల విద్యుత్, సన్నబియ్యం, రైతుభరోసా, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా తిరుగుతున్న సందర్భంగా ఆర్టీసీకి ప్రభుత్వం ఏడు వేల కోట్లు చెల్లించిందన్నారు. అర్గుల్ గ్రామంటే పెట్టింది పేరని, ఇక్కడి నుంచి అర్గుల్ రాజారాం మంత్రిగా వ్యవహరించారన్నారు. నాణ్యమైన ఎరువులు, నాణ్యమైన విత్తనాలు, రైతులకు ఇస్తుందని చెప్పారు. రైతులకు 20 లక్షల కోట్లు రుణమాఫీ చేశారన్నారు. ఇందిరమ్మ ఇల్లు పేదవాడి కళ అని పేదవాడి కలను తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో నాయకులు మీనాక్షి నటరాజన్, సంపత్‌కుమార్,సీతక్క, సుదర్శన్‌రెడ్డి, సురేష్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# అక్రమంగా డివైడర్ పగలగొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనుల్లో భాగంగా నిర్మాణం చేసిన డివైడర్‌ను శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టారు. మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న చొప్పదండి పట్టణాన్ని మున్సిపల్‌గా అప్‌గ్రేడ్ చేసిన అనంతరం సుందరీకరణలో భాగంగా 33 కోట్లతో చేస్తున్న సెంట్రల్ లైటింగ్ పనుల్లో నిర్మాణం చేసిన డివైడర్‌ను పట్టణంలోని కెడిసిసి బ్యాంకు ఎదురుగా శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టడం శోచనీయమన్నారు. కోట్ల రూపాయలతో నిర్మాణం చేస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులకు ఆటంకం కలిగించే విధంగా డివైడర్‌ను పగలగొట్టి ప్రభుత్వ ధనాన్ని నిర్వీర్యం చేసిన గుర్తు తెలియని వ్యక్తులను వెంటనే పట్టుకుని వారిపై చర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ నాగరాజును సంప్రదించగా డివైడర్ పగలగొట్టిన వ్యక్తులను గుర్తించి వారిపై తగిన చర్య తీసుకుంటామని పేర్కొన్నారు.



## బిఆర్ఎస్ అబద్ద ప్రచారం మానుకోవాలి

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు సహా అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందజేస్తుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా కో కన్వీనర్ మనోజ్ యాదవ్ కట్ట అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో విలేఖరులతో మాట్లాడుతూ గత పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయని విషయాన్ని ప్రజలు మరిచిపోలేరని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు బిఆరెస్ నాయకులు మేమే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తున్నామని అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే అసత్య ప్రచారం చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయం అని విమర్శించారు.

## కాలువ లష్కర్‌గా, గ్యాంగ్ మెన్‌గా చేసిన రాజం సేవలు మరువలేం



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం:** కాలువ లష్కర్‌గా, గ్యాంగ్ మెన్‌గా చేసిన గుడ్ల రాజం సేవలు మరువలేమని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్ అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలొ పదవీ విరమణ పొందిన గుడ్ల రాజం కు రైతు సంఘాల నాయకులు రాధారపు ప్రభాకర్,రైతులు సన్మాన కార్యక్రమం నిర్వహించి గుడ్ల రాజం(జీవరత్నం) ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు రాధారపు ప్రభాకర్, రైతులు తులి రాజేందర్, పట్నం నర్సయ్య, ఆరె మల్లయ్య, దొనికెన మహేందర్, అద్వాల నడ్పి రాజం, కర్క బలరాం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి బియ్యం వితరణ

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ మండలం మంచిర్యామి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఈరెల్లి లక్ష్మి చక్రవర్తి ల రెండవ కుమార్తె వివాహం సందర్భంగా సుల్తానాబాద్ జెడ్పిటిసి ఆశవాహ అభ్యర్థి పడాల అజయ్ గౌడ్ 50 కిలోలు, గ్రామానికి చెందిన కూరెళ్ల శ్రీనివాస్ గౌడ్ 25 కిలోల బియ్యం మానవత దృక్పథంతో చక్రవర్తి కుటుంబానికి అందజేశారు. పేదలకు సేవ చేయాలని ఒకే ఒక సంకల్పంతో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అజయ్ గౌడ్ తెలిపారు. నిరుపేదలకు ఎక్కడ ఎలాంటి అవసరం ఉన్న తనని సంప్రదించాలని అజయ్ గౌడ్ అన్నారు.

## ఖాళీ స్థలాలకు ఇంటినెంబర్లు ఇచ్చిన అధికారులపై చర్యలు



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** విలీనమైన గ్రామ పంచాయతీల్లో ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు ఇచ్చిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకులు అడిషనల్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, బండారి శేఖర్‌లు మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థలో విలీనమైన రేకుర్తి, తీగలగుట్టపల్లి, ఆరెపల్లి, అల్గునూర్, సదాశివపల్లి, పద్మనగర్, వల్లంపహాడ్ తదితర గ్రామాల్లో ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూముల్లో పాత గ్రామ పంచాయతీ పేరుతో నిర్మాణం అనుమతులు తీసుకున్న వారికి ఇంటి నెంబర్లు ఇచ్చిన అధికారులను ఉద్యోగం నుంచి రిమూవ్ చేయాలన్నారు. ఇంటి నెంబర్ కోసం సెల్ఫ్ అసెస్మెంట్ కింద ధరఖాస్తు పెడితే ఎలాంటి ఎంక్వైరీ చేయకుండా ఇంటి నెంబర్ ఇచ్చిన అధికారులను పక్కకు పెట్టడం సరికాదన్నారు. రేకుర్తిలో 1002 ఇంటి నెంబర్లు అక్రమంగా ఇచ్చారని పత్రికల్లో వస్తుందని, అక్రమంగా ఇచ్చిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవద్దని ప్రశ్నించారు. నగరపాలక సంస్థలో విలీనమైన గ్రామాల ఓల్డ్ గ్రామ పంచాయతీ బుక్కులు ఎక్కడివి? వాటిమీద సంతకాలు ఎవ్వరు పెట్టారు? రబ్బరు స్టాంపు ఎక్కడివి? అనేది ఎంక్వైరీ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి నెంబర్లు రద్దు చేస్తే చాలా మంది పేదలు, అమాయకులు నష్టపోతారని పేర్కొన్నారు. అక్రమ పద్ధతిలో ఇచ్చిన ఇంటినెంబర్లపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

## పార్టీలకు అతీతంగా మున్నూరు కాపులను గెలిపించుకోవాలి

**ప్రజాపక్షం/జమ్మికుంట:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలకతీతంగా మున్నూరు కాపుల కుల సోదరులను గెలిపించుకోవాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట ఉపాధ్యక్షుడు పొనగంటి మల్లయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు పొనగంటి సంపత్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలో దుబ్బ మల్లన్న దేవస్థానం ఆవరణలో మున్నూరు కాపు కుల బాంధవుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మున్నూరు కాపు రాష్ట ఉపాధ్యక్షుడు పొనగంటి మల్లయ్య, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు ఏబూసి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తోట లక్ష్మణ్, పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల రాజేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా వారిని



ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు పొనగంటి సంపత్, నాయకులు ఆకుల రాజేందర్ పటేల్, పొనగంటి సారంగం, కాసర్ల రాములు, మర్రి అవినాష్, పంతాటి రవీందర్, మర్రి తిరుపతి, పొనగంటి రవీందర్, పొనగంటి శ్రీధర్, చంద మహేందర్, ఆకుల పోశయ్య, పూరెల్ల రాకేష్ తదితరులున్నారు.

## పరిహారం అడిగితే అరెస్టు చేస్తారా?

**ప్రజాపక్షం/రామడుగు:** బ్రిడ్జి నిర్మాణంలో తాము కోల్పోయిన భూమికి పరిహారం మంజూరు చేయమంటే రైతులను సైతం చూడకుండా అరెస్టు చేస్తారా? అంటూ కడారి వీరయ్య, మొగిలి కనకయ్యలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి





మంత్రులు హాజరవుతున్న నేపథ్యంలో భూ నిర్వాసిత రైతులను పోలీసులు అత్యుత్సాహంతో ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి అక్కడి నుంచి చొప్పదండి పోలీస్ స్టేషన్‌కు తరలించడం చర్చనీయాంశంగా మారింది. పూర్తి వివరాల మేరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయలతో నిర్మించిన బ్రిడ్జి నిర్మాణంలో మండల కేంద్రానికి చెందిన కడారి వీరయ్య, మొగిలి కనకయ్యలు వ్యవసాయ భూములు కోల్పోయారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మేడిపల్లి సత్యంను రైతులను ఇరువురిని కలెక్టర్ కార్యాలయం పిలిపించి పరిహారం మం జూరైనట్లుగా ప్రకటించారు. అయినప్పటికీ పరిహారం తమ ఖాతాలో జమ కాలేదని పలుమార్లు ఎమ్మెల్యే సత్యంను , కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అడిగినా ఫలితం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జి నిర్మాణం కోసం తాము వ్యవసాయ భూములు కోల్పేతే పొలంలో పనులు చేసుకుంపటన్న సమయంలో దొంగల వలె తమను పోలీస్ స్టేషన్‌కు తరలించడం అవమానంగా ఉంద వాపోయారు. ఇప్పటికైనా తమకు రావాల్సిన భూ పరిహారం మంజూరు చేయాలని వేడుకున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** తమతోపాటే నిత్యం విధులు నిర్వహించిన తొటి కార్మికుడు మృతి చెందగా మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి చేయూతనిచ్చారు తోటి కార్మికులు.సుల్తానాబాద్ మున్సిపల్ సఫాయి కార్మికుడు మామిడిపల్లి ప్రవీణ్ ఇటీవలే పురుగుల మందు తాగి మృతి చెందగా ఆదివారం తన తోటి సుల్తానాబాద్ తోటి మున్సిపల్ సిబ్బంది 20 వేల ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శనిటైజర్ సిబ్బంది న్యాతరీ రాజు,శ్రీనివాస్, లక్ష్మణ్, సురేష్, నర్సింగ్, సుమన్ పాటు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతో మానవత్వం చాటుతున్న పడాల అజయ్ గౌడ్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ మండల వ్యాప్తంగా నిత్యం పేదలకు వివిధ రూపాల్లో సహాయ సహకారాలు అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు మండల సర్పంచుల పురం మాజీ అధ్యక్షుడు సుల్తానాబాద్ జెడ్పిటిసి ఆశవాహ అభ్యర్థి పడాల అజయ్ గౌడ్. సుల్తానాబాద్ మండలంలోని కనుకుల గ్రామంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన ముమ్మాడి నర్స య్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న పడాల అజయ్ గౌడ్ బిఆర్ఎస్ బీసీ సెల్ మండల కన్వీనర్ గరిగంటి కుమార్ బాబు,నాయకులు కర్రె కుమార్ లద్వారా 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. మాజీ ఉప సర్పంచ్ కొమ్మిడి తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు చెట్టి అశోక్, గరిగంటి కుమార్, తుడి చంద్రయ్య, పల్లెర్ల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్ష మండల కమిటీ ఎన్నిక..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** అఖిల భారత అయ్యప్పదీక్ష ప్రచారసమితి జాతీయ అధ్యక్షులు దేశ్‌పాండ్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట మండల అయ్యప్పమండల దీక్ష కమిటి రాష్ట గౌరవ సలహాదారుడు గురుస్వామి(ముస్తాబాద్) అద్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా చకిలం మధు,ఉపాధ్యక్షులుగా శ్రీరామోజు భాస్కర్,అచ్చరవి,ప్రధానకార్యదర్శిగా శ్రీరామోజుదేవరాజు,కోశాధికారిగా గుర్రాల చంద్రమోహన్‌రెడ్డి,కన్వీనర్‌గా శ్రీరామోజు శేఖర్,ప్రచార కార్యదర్శిగా పెంజర్ల శ్రీనివాస్‌యాదవ్,సహాయ కార్యదర్శిగా కందుకూరి రవి,దూసశ్రీనివాస్,గౌరవాద్యక్షులుగా నాగల్లి ఇంద్రారెడ్డి,చిదుర చంద్రం,గౌరవ సలహాదారులుగా ఉచ్చిడి గోపాల్‌రెడ్డిలను ఏకగ్రీవం చేసినట్లు రాష్ట ప్రచార కార్యదర్శి పందిర్ల శ్రీనివాస్,(గురుస్వామి)తెలిపారు. కార్యక్రమంల్లో లక్ష్మి నారయణ, ముక్కెరరాజు, భూక్యారాములు, పాల్గొన్నారు.

## బిజిడికెఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్ మల్లేశం, ఎం. సమ్మయ్య

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** భారతీయ గ్రామీణ డాక్ కర్మచారి సంఘ్ డివిజన్ అధ్యక్ష, కార్యద ర్శులు గా ఎన్ మల్లేశం, యం. సమ్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీవాణి జూని యర్ కళాశాలలో భారతీయ మ జ్దూర్ సంఘ్, భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనుబంధ భారతీయ గ్రామీణ డాక్ కర్మచారి సంఘ్ యూనియన్ పెద్దపల్లి డివి జన్ స మావేశం సర్కిల్ కార్యదర్శి విజయ్,సుధీర్ అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సమావేశంలో బిజీ డి కే ఎస్ డివిజన్ అధ్యక్షుడిగా ఎన్, మల్లేశం, కార్యదర్శిగా యం సమ్మయ్య, కోశాధికారిగా కే శ్రావణ్ కుమార్, డిప్యూటీ కార్యదర్శిగా బి హరిహరన్ లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ డాక్ కర్మ చారి సంఘ్ ఉద్యోగులను 8 పే కమి షన్ లో కలపాలని కేంద్ర ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు.

# బిజెపి ఆధ్వర్యంలో మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/జగిత్యాల:** దేశవ్యాప్తంగా కోట్ల మంది రైతులకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్ నిధి పథకం 20వ విడత కింద రైతుల ఖాతాలలో, నేరుగా డబ్బు జమ అయిన సందర్భంగా జగిత్యాల జిల్లా బుగ్గారం మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంగా కార్యక్రమం చేపట్టి, దేశ ప్రధానిమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకుడు మంచే రాజేష్ మాట్లాడుతూ రైతుల కష్టాన్ని అర్థం చేసుకుని 9.7 కోట్ల రైతుల ఖాతాలో 20 వేల కోట్ల రూపాయలు పెట్టుబడి సాయం అందించడం ద్వారా వారి జీవితాలలో వెలుగులు నింపాలన్నదే బిజెపి కేంద్ర ప్రభుత్వ ప్రదాధా ఆశయమన్నారు.



ఇలాంటి గొప్ప రైతు సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్లడంలో బిజెపి ప్రభుత్వం చూపుతున్న పట్టుదల అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి దొనకంటి అనిల్, ఉపాధ్యాక్షులు కప్పల నరేష్, బండారు సత్తయ్య, కార్యదర్శి ఆకుల రాజు, సుంకం ప్రశాంత్, కేతిరెడ్డి, రవీంధర్‌రెడ్డి, భారతపు సంజీవ్, అడ్డగట్టు మహేష్, కందుకూరి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్సిటీ హాల్టింగ్ నేటి నుంచి ఉంటుందా ఉండదా

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లాలో అతిపెద్ద రైల్వే స్టేషన్ అయిన నెక్కొండ రెవెన్యూ పరంగా రైల్వే శాఖకు పెద్ద మొత్తంలో సంవత్సరంలో కలెక్షన్ ఇస్తున్న రైల్వే స్టేషన్ ఇక్కడ పలు ఎక్స్రెస్ లకు హాల్టింగ్ ఇవ్వాలని ప్రజలు నిత్యం కోరుతూనే ఉన్నారు. రైల్వే అవేర్నెస్ గ్రూపు ఏర్పడి కొందరు మండల అభివృద్ధి ప్రజల ఆకాంక్షను తీర్చుటకై ప్రతిరోజు ఏ రోజు ఏ ట్రైన్ ఎన్ని గంటలకు వస్తుంది అని చెబుతూ ఇంటర్సిటీకి చాలామంది ప్రయాణికులు వెళ్లే మాదిరిగా అవేర్నెస్ తీసుకువచ్చారు. రైల్వే ఉన్నతాధికారులు ఇంటర్సిటీకి ఆగస్టు 2 వరకు హాల్టింగ్ ఇచ్చారు. మరి ఆగస్టు మూ డు నుండి నెక్కొండ రైల్వేస్టేషన్లో ఇంటర్సిటీ హాల్టింగ్ ఉంటుందా ఉండదా ఆగస్టు 2 ఆదివారం వరకు రైల్వే అధికారుల నుండి ఎలాంటి ఆదేశాలు అందలేదని సమాచారం. దీన్ని పట్టించుకున్న నాధుడే లేడని పలు వర్గాల ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో పెద్ద మొత్తంలో కలెక్షన్ ఇస్తున్నా రైల్వే స్టేషన్ పై రైల్వే ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం, ప్రజలు ఎన్నిసార్లు ఎన్ని విన్నపాలు ఇచ్చినా దున్నపోతుపై వర్షం కురిసిన మాదిరిగా ఉంది రైల్వే అధికారుల తీరు అంటూ పలు వర్గాలు ఆరోపిస్తున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఈ రెండు పార్టీల నేతలు ఓట్ల కోసమే తప్ప ప్రజల అవసరాలు తీర్చుటలో విఫలమైనారు అనడానికి ఇదే నిదర్శనంగా ప్రజలు ఆరోపిస్తున్నారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణ పూజలో పాల్గొన్న సొంటి రెడ్డి

**ప్రజాపక్షం/నెక్కొండ:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన విషయం విధితమే అందులో భాగంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నాగారం లో ఆదివారం ఉప్పల లక్ష్మణ్ నిర్మిస్తున్న ఇంటి భూమి పూజకు ముఖ్యఅతిథిగా హాజరైన టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, ప్రభుత్వం మంజూరు చేసిన మంజూరు పత్రాన్ని లబ్ధిదారుడికి అందించిన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తున్నదని ఇది తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా ప్రభుత్వం పేద ప్రజలకు ఇస్తున్న పథకమని దీన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయలు లబ్ధిదారులు పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కీ అశోక్, బండి శివ కుమార్, రామలింగేశ్వర కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, చెన్నకేశవులు , వెంకటసుబ్బారెడ్డి, నాయకుడు చల్ల శ్రీపాల్ రెడ్డి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## కెసిఆర్ హయాంలోనే రామగుండం ఎత్తిపోతల పథకానికి శ్రీకారం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** తలపునే గోదారినది పారుతున్న ఈ ప్రాంతానికి నీళ్లివ్వకుండా నాడు ఎండబెట్టింది కాంగ్రెస్ పార్టీ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి హాయంలోనే రామగుండం ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసి 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని ఎన్నికల కొడ్ కారణంగా ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించలేకపోయామని రామగుండం ఎత్తిపోతల పథకం ఘనత అంతా మాజీ సిఎం కేసీఆర్‌దేనని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా మాజీ కేసీఆర్ చిత్ర పటానికి మాజీ ఎమ్మెల్యే చందర్ బిఆర్ఎస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజలు సర్వస్వం కోల్పోయరని, ఈ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి చుక్క నీరు దక్కని పరిస్థితి నాటి కాంగ్రెస్ పార్టీ హాయంలో నెలకోందన్నారు. ఈ ప్రాంత భూములను సస్యశామలం చేసేందుకు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 2018లో 80 కోట్లతో రామగుండం ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చూట్టారని వారి హాయంలోనే 90 శాతం లిఫ్ట్ పనులు పూర్తి కావడం జరిగిందన్నారు. ఎవరికో పుట్టిన బిడ్డ నా బిడ్డ అంటే అబద్ధం నిజం అవుతుందా అని ప్రశ్నించారు. ఎత్తిపోతలు, ప్రాజెక్టులు అభివృద్ధి




డి.ఎన్.ఏ బీ ఆర్ ఎస్ దే అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించే అర్హత లేదన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ ప్రాంతానికి నీళ్ల అందించాలని కేసీఆర్ గారు రామగుండం ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టి నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. 90 శాతం పనులు పూర్తి చేస్తే కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు కొబ్బరికాయ కొట్టడం తప్పా చేసింది ఏమి లేదని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ, మాజీ కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణి ,గాధం విజయ, బాదె అంజలి, నాయకులు గోపు అయులయ్య యాదవ్, నారాయణ,దాసు ,మారుతి, చెలకలపల్లి శ్రీనివాస్ ,అచ్చే వేణు,చల్లా రవీందర్ రెడ్డి ,సింహచంలం ,రత్నకర్ , కుడుదుల శ్రీనివాస్, దొమ్మేటి వాసు, సట్టు శ్రీనివాస్ ,ఆర్శనపల్లి శ్రీనివాస్ , వెంకటస్వామి, బుర్ర వెంకటేష్,కుమార్ ,నాయక్ ,రామారాజు, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## అడెల్లి మహా పోచమ్మ ఆలయ భూముల కబ్జాపై కలకలం

**ప్రజాపక్షం/నిర్మల్:** నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండలంలోని తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధి పొందిన అడెల్లి మహా పోచమ్మ ఆలయ భూముల ఆక్రమణ,ఆలయ నిర్వహణలో నెలకొన్న గందరగోళంపై ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో దాతలు ఆలయానికి విరాళంగా ఇచ్చిన సువిశాలమైన భూములను రెవెన్యూ అధికారులు రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయకపోవడంతో ఈ సమస్య తలెత్తిందని ఆయా గ్రామాలా ప్రజలు ఆరోపిస్తున్నారు. **ధరణి పోర్టలే సమస్యకు కారణమా..?**

ఆయా గ్రామాల ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం,గతంలో ఆలయ భూములను విరాళంగా ఇచ్చినప్పటికీ రెవెన్యూ రికార్డులో వాటిని రైతుల పేర్లతోనే కొనసాగించారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్లో పాత రికార్డుల ఆధారంగా భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.దీంతో ఆలయానికి చెందిన భూముల సర్వే నంబర్లు రైతుల పేర్ల మీద కనిపించాయి.ఈ అవకాశాన్ని సద్వినియోగం చసుకున్న కొందరు రైతులు,ఆ భూములను ఆక్రమించి, విక్రయించడం లేదా భవనాలు నిర్మించడం ప్రారంభించారు.

**నూతన ఆలయానికి నిధులు వచ్చినా,ప్రతిషాపన ఆలస్యం..** ఇటీవల టీఆర్ఎస్ ప్రభుత్వం నూతన ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. నిర్మాణ పనులు పూర్తయి ఏడాది గడుస్తున్నా, విగ్రహ ప్రతిష్టాపన జరగకపోవడంపై ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆలయ అధికారులను పక్కనపెట్టి,గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆలయం వద్ద పెత్తనం చెలాయిస్తున్నారని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా, కొందరు వ్యక్తులు ఒక కమిటీగా ఏర్పడి ఆలయ వ్యవహారాలను తమ ఆధీనంలోకి తీసుకున్నా



రని, ప్రభుత్వం ద్వారా జరగాల్సిన విగ్రహ ప్రతిష్ఠాపనను తామే చేస్తామని చెబుతూ చందాలు వసూలు చేస్తున్నారని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ సమస్యపై పాలకులు జిల్లా కలెక్టర్, ఎండోమెంట్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, ఆలయ భూములను కాపాడాలని, ఆలయ నిర్వహణను క్రమబద్ధీకరించాలని వారు కోరుతున్నారు.

గతంలో సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన ఒ అధికారి అడెల్లి ఆలయం వద్ద ఉన్నటు వంటి రెండు ఎక్కరాల భూమిని(సర్వే నెంబర్ 188)అలయానికి గణపతుల కాశీనాథ్ రావు 44 సంవత్సరాల క్రితం విరాళాలంగా అందజేశారు. ధరణి పోర్టల్ వీఆరల్మగా అందజేసిన వ్యక్తి పేరున పట్టా పాస్ బుక్ రావడంతో మాజీ మంత్రి అనుచరులైన కొందరు.నాయకులు విరాళంగా ఇచ్చిన వ్యక్తికీ మాయమాటలు చెప్పి ఏరెండు ఎక్కరాల భూమిని మాజీ మంత్రి అనుచరుల పేరు పై పట్టాను చేయించుకొని అమ్మకానికి పెట్టడంతో మండలానికి చెందిన కొందరు నాయకులు భక్తులు విరాళంగా ఇచ్చిన వ్యక్తి ని నిలదీయాడంతో మాయమాటలు చెప్పి రిజిస్టేషన్ చేయించుకున్నారని మాజీ మంత్రి దృష్టికి తీసుకవచ్చి అప్పటి కలెక్టర్‌కు 2019లో పిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకో లేదు దింతో పాటు ఆ రెండు ఎక్కరాల్లో ఉన్నటు వంటి చెట్లను వాహనాల సహాయంతో తీసి వేస్తున్నరని అటవీశాఖ అధికారులకు మండలానికి చెందిన ప్రజలు పిర్యాదు చేసిన వారి పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఆప్యాయత, అనురాగాలకు ప్రతిరూపాలే ఆర్యవైశ్యులు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ఆప్యాయత అనురాగాలకు ఆర్యవైశ్యులు ప్రతిరూపాలుగా నిలుస్తారని సుల్తానాబాద్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భాస్కర్ అన్నారు.శ్రావణమాసం ను పురస్కరించుకొని ఆదివారం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలోని నాగలింగేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు, స్నేహితుల దినోత్సవ వేడుకలను వైభవంగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా దంపతులు, భక్తులు నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు, పూజారి పారువెళ్ల అభిషేక్ శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, ఆటపాటల తో ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు వెంకట్ నారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ కలిసి ఉంటే ఏదైనా సాధిస్తారని, ఈ వనభోజనాల వేడుకలను ఇంత పెద్ద ఎత్తున ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషం అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు మంచాల జ్యోతి, జిల్లా నాయకులు కోలేటి రమేష్ తో పాటు సుల్తానాబాద్ పట్టణ మండల ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, నాయకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రేపు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా నియామకమై మొట్టమొదటిసారిగా ఈనెల 5న, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు పెద్దపల్లి లోని ఎంబి గార్డెన్ లో జరిగే జిల్లా కార్యకర్తల సమ్మేళనానికి హాజరవుతున్నారని బిజెపి నాయకులు,కార్యకర్తలు, రైతులు, మహిళలు, అభిమానులు, పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని బిజెపి జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్ పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉదయం 9.45 నిమిషములకు సుల్తానాబాద్ కు చేరుకోగా, పార్టీ శ్రేణులు భారీ ఘన స్వాగతం పలికిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన అనంతరం పెద్దపల్లికి భారీ కాన్వాయ్ తో బయలుదేరి వెళ్తారని మహేందర్ యాదవ్ తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు పెద్దపల్లి ఎంబి గార్డెన్ కు చేరుకొని జిల్లా కార్యకర్తల సమ్మేళనంలో పాల్గొంటారని పేర్కొన్నారు. జిల్లాలోని సీనియర్ బిజెపి నేతలు, నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలని సౌదరి మహేందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

## కుల సంఘాల అభ్యున్నతికి కట్టుబడి ఉంటాం

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ఇందూరు పార్లమెంట్ పరిధిలోని కుల సంఘాల అభ్యున్నతికి ఎంపి ధర్మపురి అరవింద్ నేతృత్వంలో బిజెపి పార్టీ కట్టుబడి ఉంటుందని జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ రఘు, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని మల్లాపూర్, ముత్యంపేట, పాతదామ రాజు పల్లి, వాల్గొండ గ్రామాల్లోని పలు కుల సంఘాలకు ఎంపి నిధుల నుండి మంజూరైన ప్రొసిడింగ్ పత్రాలను స్వయంగా వెళ్లి కుల సంఘాల సభ్యులకు ఆదివారం అందజేశారు. ఎంపి ధర్మపురి అరవింద్ నేతృత్వంలో కుల సంఘాల భవన నిర్మాణానికి చేస్తున్న తోడ్పాటు మరువలేని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పని చేయాలని, ప్రతి కార్యకర్త గడప గడపకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను, నిధుల గురించి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర లక్ష్మి , మండల ఉపాద్యక్షుడులవంగా శివ, ప్రధాన కార్యదర్శి వాకిటి తిరుపతి రెడ్డి, ముత్యంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు మరుపల్లి శ్రీనివాస్, వివిధ గ్రామాల బిజెపి నాయకులు, కార్యకర్తలు, కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# సంస్థాగతంగా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తాం






**ప్రజాపక్షం/ముధోల్ :** సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం కొనసాగింది.ఈ పాదయాత్రకు ముధోల్ నియోజకవర్గ కేంద్రంలోని ఆయా గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు బయల్దేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అనేక పథకాలను అమలు చేసి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు.ప్రజలపై ఎలాంటి పన్ను భారం మోపకుండా ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ వస్తోందనివ పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు,పార్టీ పట్ల ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఉందో తెలుసుకునేందుకు ఒక మిషన్ లా జనహిత పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు.సబ్బండ వర్గాల అభివృద్ధికి పార్టీ కట్టుబడి ఉందనే నినాదం ప్రజల్లో తీసుకెళ్లడమే పాదయాత్ర ప్రత్యేకమని వెల్లడించారు.పార్టీని పటిష్టం చేయడంలో ఈ పాదయాత్ర ఎంతో కీలకమన్నారు.ఈ కార్యక్రమంలో ముధోల్ మండల అధ్యక్షుడు రావుల గంగారెడ్డి,సీనియర్ నాయకులు రావుల శ్రీనివాస్,సోషల్ మీడియా కన్వీనర్ నజీమ్,నాయకులు పల్లోల నాగేష్,కిషన్ పటేల్,పతంగే కిషన్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** ఖానాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న కాంగ్రెస్ జనహిత పాదయాత్రలో పాల్గొనేందుకు జిల్లా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఆదివారం పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు పాదయాత్ర చేపడుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు విశ్వప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభివృద్ధి లక్ష్యంగా ఈ పాదయాత్ర చేపట్టబడింది. పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించడంతో పాటు, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించాలి అని పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ మండలాల నుంచి కార్యకర్తలు, నాయకులు జనహిత పాదయాత్రకు భారీగా తరలివెళ్లినట్లు తెలిపారు. పాదయాత్రకు బయల్దేరిన వారిలో మాజీ ఎంఎల్ఎ ఆత్రం సక్కు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్యాం నాయక్, మండల అధ్యక్షుడు చరణ్, నాయకులు జమీర్, ఇతర మండలాల నుంచి వచ్చిన నేతలు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు రామర్తిగోపి ఆధ్వర్యంలో నగరంలోని శివాజీనగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఆదివారం నగరంలోని శివాజీనగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామర్తి గోపి మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి సుడా ఛైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండ పాక రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నగరంలోని పలు డివిజన్లకు చెందిన ప్రజలు మెగా ఉచిత వైద్య శిబిరానికి హాజరయ్యారు. శిబిరం విజయవంతం చేసినందుకు కాలనీ ప్రజలకు ముఖ్యంగా మహిళలకు రామర్తి గోపి ధన్యవాదాలు తెలిపారు. స్పెషలిస్ట్ డాక్టర్ల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. జనరల్ ఫిజిషియన్ విశ్వతేజ్, గుండె వైద్య నిపుణులు రవి కిరణ్, ఆర్థో పెడిక్ సర్జన్ హర్షవర్ధన్ గౌడ్, సర్జికల్



గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ రాహుల్, ప్రసూతి వైద్య నిపుణులు శైలజ, చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ అశ్విన్, దంత వైద్య నిపుణులు శిరీష శిబిరంలో ప్రజలకు వైద్య చికిత్సలు అందజేశారు. కార్యక్రమంలో రామర్తి గంగాదర్, ఆది శ్రీను, గాంధ్ల లింగం, అవిన్, విక్కీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 500మందికి వైద్య పరీక్షలు

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని మదీనా కాలనీ నూర్ మసీదు వద్ద షేక్ నుమాన్ యూత్ కాంగ్రెస్ నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆధ్వర్యంలో బైంసా నగరంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినింది.ఈ వైద్య శిబిరం ద్వారా 500 మందికిపైగా రోగులు ప్రభావితమయ్యారు. డాక్టర్ల బృందం నరేష్ డాక్టర్,డాక్టర్ రమేష్, అర్పియ, జబీన, మనోజ్ కుమార్,వాసిఫ్ కమర ఈ కార్యక్రమంలో నదర పెద్దలు నిర్మల్ జిల్లా వైట్ టీ.షర్ట్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అంతరాలు చూపొద్దు..

**ప్రజాపక్షం/నేరడిగొండ :** రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖలో ఉపాధ్యాయ ప్రమోషన్లలో బి ఎడ్,అర్హతలతో నియమకమైన ఉపాధ్యాయ అభ్యర్థులను కాదని డి.ఎడ్ అభ్యర్థులను పి ఎస్ హెచ్ఎంలుగా నియమించడం సరి అయింది కాదని అదివారం జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి ఆడే నూర్ సింగ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ అధిక అర్హతలు ఉండి సీనియారిటీ ఉన్న ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో న్యాయం జరుగుతలేదని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించాలన్నారు.

## స్వల్పబండ తండాలో జగదాంబ సన్నిధిలో బాబుసింగ్



**ప్రజాపక్షం/ధర్పల్లి :** ధర్పల్లి మండల కేంద్రంలో రామారావు మహారాజ్ విగ్రహం వద్ద బాబుసింగ్ మహారాజ్‌తో కలిసి భోగిబండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని స్వల్పబండ తండాలోని జగదాంబ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని రాంబాబు విగ్రహానికి పూజలు నిర్వహించి బంజారా సోదరులకు భోగి బండార్ కార్యక్రమాన్ని నిర్వహించిన బంజారా సోదరులు తండావాసులు బాబుసింగ్ మహారాజ్ శాలువ కప్పి సన్మానించారు. మహారాజ్ ఆశీస్సులు తీసుకుని బాబుసింగ్ మాట్లాడారు. స్వల్పబండా తండావాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిఒక్కరూ మహారాజ్ బాటలో నడవాలని ప్రతిఒక్కరూ చెడ అలవాట్లకు బానిస కావద్దని మంచి క్రమశిక్షణతో ఉండాలని బంజారా సోదరులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల బంజారా అధ్యక్షులు లాలొసింగ్‌నాయక్, కార్యదర్శి మెగావత్ దత్తునాయక్, మాజీ సర్పంచ్ శర్వనాయక్, నాయకులు శంకర్‌నాయక్, రామావత్ నాయక్, బాంద్య, మోతిలాల్, సేవ్య, శ్రీరాంనాయక్, వసంతరావనాయక్, తండవాసులు, బంజారా సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఎఫ్ సమత ఆధ్వర్యంలో అవసరమైన వారికి కంటి చికిత్స

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** దిలావర్‌పూర్ గ్రామ పంచాయతీలో తాజా మాజీ సర్పంచ్ వీరేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఐఐఎఫ్ సమత ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరానికి కంటి వైద్యుడు ఉత్తమ్ కుమార్ హాజరయ్యారు.ఈ శిబిరంలో పేద ప్రజలు,గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి ఉచితంగా చికిత్స అందించారు. కంటి అద్దాలు అవసరమైన వారికి కూడా ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ వీరేశ్ కుమార్, మాట్లాడుతూ,తమ గ్రామంలో పేదలకు,ప్రజలకు ఈ శిబిరం ద్వారా చాలా మేలు జరిగిందని అన్నారు.ఈ సేవలు అందించిన ఐఐఎఫ్ సమత ఫౌండేషన్ సంస్థకు,కంటి వైద్యుడు ఉత్తమ్ కుమార్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వీరేశ్ కుమార్,కంటి వైద్యుడు ఉత్తమ్ కుమార్,నిర్వాహకులు మేనేజర్ రమేష్ కుమార్, శ్రీధర్, నిరంజన్ రెడ్డి,శైలేశ్వర్,ధనే నర్సయ్య,సప్పల రవి, మురేశ్, తుకరం గౌడ్, చందుకుమార్, చిట్టి సుభాష్,ఇషాక్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కిసాన్ సంఘ నూతన మండల కమిటీ ఏర్పాటు

**ప్రజాపక్షం/తానూర్ :** మండల కేంద్రంలో భారతీయ కిసాన్ సంఘ్ నిర్మల్ జిల్లా కమిటీ,తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,అంబీర్ ఆనంద్ రావు,ఆధ్వర్యంలో నిర్వహించబడిన మండల రైతు సమావేశంలో భారతీయ కిసాన్ సంఘ్ నూతన మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.మండల అధ్యక్షుడు బాయి జగన్,ఉపాధ్యక్షుడిగా కంచర్ల రవీందర్ రెడ్డి,కార్యదర్శిగా పున్నోడు సాయినాథ్,సహ కార్యదర్శిగా బయ్యావాడ్ కిరణ్,కార్యవర్గ సభ్యులుగా ఆదివారం బాధ్యత తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ అంబీర్ ఆనంద్ రావు, మాట్లాడుతూ... నిర్మల్ జిల్లాలోని రైతులకు కలుగుతున్న ప్రతి సమస్యపై పోరాటం చేయడం జరుగుతుందని,భారతీయ కిసాన్ సంఘ యొక్క ముఖ్య ఉద్దేశం రైతు శ్రేయస్సు,రైతులను సంఘటన చేయడమే అని ఆయన అన్నారు.ఈ సమావేశంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కమిటీ సభ్యులు,నిర్మల్ జిల్లా కమిటీ సభ్యులు,మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## దొంకేశ్వర్‌లో ఓపెన్ స్కూల్ సొసైటీ ఏర్పాటు

**ప్రజాపక్షం / నందిపేట్ :** దొంకేశ్వర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఏర్పాటు చేస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్ తెలిపారు. పదవ, ఇంటర్ అడ్మిషన్లు జరుగుతున్నాయని ఆగష్టు 18 వరకు అడ్మిషన్లు జరుగుతాయని చెప్పారు. పదవ తరగతి వారు ఆధార్, కులధృవీకరణ, రెండు ఫోటోలు, ఇంటర్ వారు పదవ తరగతి మెమో, రెండు కుల, ఆధార్, ఫోటోలు రెండు జత చేయాలని సురేష్ కుమార్, సాయి కుమార్ తెలిపారు.

## వెల్‌నెస్ సెంటర్‌కు రూ.30 లక్షలు

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి చొరవ, సహకారం మూలంగా వెల్‌నెస్ సెంటర్‌ను పటిష్టం పరిచేందుకు అధికారులు చర్యలు చేపట్టారని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ అధ్యక్షులు శిర్ప హనుమాండ్లు అన్నారు. ఆదివారం పెన్షనర్స్ భవన్‌లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగుల, పెన్షనర్ల, జర్నలిస్టుల కొరకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీం పరిధిలో నిజామాబాద్‌లో మునిసిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న వెల్‌నెస్ సెంటర్‌కు అదనపు సౌకర్యాలు, ఆధునీకరణకు జిల్లా కలెక్టర్, మునిసిపల్ కార్పొరేషన్ వారు రూ. 30 లక్షలు మంజూరు చేసి పనులు ప్రారంభించేందుకు టెండర్లు పిలిచారన్నారు. సెప్టెంబర్‌లో పనులు ప్రారంభిస్తారన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో వెల్‌నెస్ సెంటర్ కొరకు అనేక ఉద్యమాలు, ప్రాతినిధ్యం చేయడం మూలంగా ఈ నాడు అన్ని సదుపాయాలతో, సౌకర్యాలతో మరమ్మతులు, ఆధునీకరణ ప్రక్రియ జరగనుందన్నారు.ఆల్ పెన్షనర్స్ యూనియన్ నాయకులురామ్మోహన్‌రావు,నరేంద్ర, రాధాకిషన్, లావు వీరయ్య, సాంబశివరావు, పురుషోత్తం రావు, రమణారెడ్డి పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రికి మోక్షమెప్పుడో..!

## అందుబాటులోకి ఎప్పుడు వస్తుందో అని ప్రజల ఎదురుచూపులు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** భీమ్‌గల్ మండలంలో చాలా యేండ్ల నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పది పడకల ఆసుపత్రి ప్రజలకు సేవలను అందిస్తుంది. చిన్న చిన్న వ్యాధులు వచ్చినప్పుడు ఈ ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు జరుగుతున్నాయి.కాని ఏదైన అపరేషన్‌లు,పెద్ద పెద్ద వ్యాధుల బారిన పడినప్పుడు మాత్రం ఆర్మూర్, నిజామాబాద్‌లాంటి ప్రాంతాలకు వెళ్ళాల్సిన పరిస్థితి.దీనిని దృష్టిలో ఉంచుకోని చాలా కాలంగా ప్రజల చిరకాల కోరిక వంద పడకల ఆసుపత్రిని అప్పటి మంత్రి,బాల్కోండ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక చోరవతో ఆరోగ్య మంత్రి హరీష్‌రావ్ సహకారంతో,సీఎం కేసీఆర్ 35 కోట్లతో వంద పడకల ఆసుత్రిని మంజూరు చేశారు. మంజూరైన ఆసుపత్రిని 2022, జూన్ 18న పనులకు హరీష్‌రావ్, వేముల ప్రశాంత్‌రెడ్డి శంఖుస్థాపన చేశారు. పనులు మొదలు పెట్టిన 18నెలల కాలంలోనే 80శాతం పనులను పూర్తీ చేశారు. వేముల ప్రత్యేక చోరవ చూపడంతో పనులు వేగంగా కొనసాగాయి. ఎన్నికలు రావడంతో పనులలో జాప్యం మొదలైంది.కాంట్రక్టర్‌కు బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులను మధ్యలోనే ఆగిపోయాయి.సకాలంలో బిల్లుల మంజూరు చేసినట్లయితే ఆసుపత్రి అందుబాటులోకి వచ్చేదని ప్రజలు అనుకుంటున్నారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ఎవరు పట్టించుకోకపోవడంతో ఎక్కడ వేసిన గోంగడి అక్కడే అన్నట్లు మారింది.ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే నిరుపేదలకు కార్పోరేట వైద్యం లభిస్తుంది.కిడ్ని బాధితుల కోసం డయాలసిస్ సెంటర్‌ను కూడా మంజూరు కావడం గమనర్హం.ఈ వంద పడకల ఆసుపత్రితో బాల్కోండ నియోజకవర్గంతో పాటు నిజామాబాద్ రూరల పలు మండలాలకు వైద్య సదుపాయం లభిస్తుంది. ఇప్పటికైన ప్రభుత్వం చోరవ చూపి మిగిలిన 20శాతం పనులను పూర్తైయ్యేలా నిధులు మంజూరు చేసి పేద ప్రజలకు అందుబాటులోకి తేవాలని నియోజక వర్గ ప్రజలు కోరుకుంటున్నారు.అప్పటి ప్రభుత్వం వేముల ప్రశాంత రెడ్డి ఆసుపత్రిని మంజూరు చేయడంతో పాటు పలువురు డాక్టర్లను కూడా ఆసుపత్రికి కేటాయించారు.వారు ఇప్పుడు పలు ప్రభుత్వ ధావఖానాలలో విధులు నిర్వహిస్తున్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని పంచశిల్పి విశ్వబ్రాహ్మణ సంఘం,నాయిడివాడలో ఆదివారం రోజు స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఎన్నికలు నిర్వహించడం జరిగిందని,పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో,కట్ట నాగాచారి పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు.నూతనంగా అధ్యక్షులుగా పొలాస భరత్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా సుముఖం అభిశేక్,కోశాధికారిగా సింహారాజు విద్యాసాగర్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. స్థానిక పట్టణ విశ్వబ్రాహ్మణ నాయకులు, నాయుడివాడవిశ్వబ్రాహ్మ సంఘసభ్యులున్నారు.

## నిర్మల్ పట్టణంలో రక్షాబంధన్ వారోత్సవాలు

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:** నిర్మల్ జిల్లా కేంద్రంలో రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శెట్ పెల్లి అరుణ్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్షాబంధన్ వారోత్సవాలు ఆదివారం రోజున ప్రారంభమయ్యాయి. వారోత్సవాల్లో భాగం గా మొదటగా స్థానిక దివ్యనగర్ లో గల వశిష్ట యోగ శిబిరంలో కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యులకు,గాంధీచౌక్ లోని మురళి కృష్ణ ఆలయం,నందిగుండం దుర్గామాత ఆలయాలలో కరపత్రాలను పంపిణీ చేశారు. దుర్గామాత ఆలయ వ్యవస్థాపకులు కొండుజి వెంకటాచారి,వశిష్ట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అఖిలేష్ సింగ్,డాక్టర్ ప్రవీణ్ కుమార్,పోలిశెట్టి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి బిజెపి నాయకులు

**ప్రజాపక్షం/మమడ :** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజా పాలన అందిస్తోందని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు అన్నారు.మామడ మండలం జగదాంబ తండా గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు.మాజీ సర్పంచ్ ఆడే కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో,శ్రీహరిరావు వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతమైన పాలన అందిస్తోందని,అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతుంన్నాయని తెలిపారు.గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని అనేక పనులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందని ఆయన పేర్కొన్నారు.

## పత్రిక ప్రతిష్టను దిగజార్చే యత్నంపై జర్నలిస్టుల ఆగ్రహం



**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** సోషల్ మీడియాలో ఒక పత్రిక లోగోతో తప్పుడు వార్తను ప్రచారం చేసిన వ్యక్తిపై కాగజ్‌నగర్ జర్నలిస్టులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాస్తవానికి సంబంధం లేని రాజకీయం అంశాన్ని పత్రికలో వచ్చిన వార్తలా మార్ఫింగ్ చేసి, వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేసిన ఘటనపై ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు టి. సురేందర్ రావు నేతృత్వంలో జర్నలిస్టులు ఆదివారం టౌన్ సిఐ ప్రేమ్‌కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. శనివారం మధ్యాహ్నం చింతగూడ కోయవాగుకు చెందిన ఓ వ్యక్తి, ఒక పత్రిక లోగోతో పాటు, ఆ పత్రికలో వచ్చినట్లుగా చేసిన నకిలీ వార్తను వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేశాడు. ఈ ఫేక్ పోస్ట్ కొన్ని గ్రూపుల్లో వైరల్ అవ్వడంతో పత్రికా ప్రతిష్ఠకు భంగం ఏర్పడిందని, దీని వెనుక ఉన్న అసలు కుట్రదారులను బయట పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**డిఎస్‌పికి విజ్ఞప్తి చేసిన జర్నలిస్టులు**

సిఐకు ఫిర్యాదు చేసిన తర్వాత జర్నలిస్టులు కాగజ్‌నగర్ డిఎస్‌పి రామానుజంను కలిశారు. తప్పుడు వార్తను తొలగించాలంటూ సంబంధిత వ్యక్తికి ఫోన్ చేసినా స్పందించలేదు. పైగా దురుసుగా ప్రవర్తించి ఘర్షణ వాతావరణం సృష్టించాడు. ఇలాంటి వాటిని నిరోధించేందుకు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని వివరించారు. ఈ మేరకు స్పందించిన డిఎస్‌పి ఆ వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేసి విచారణ జరుపుతాము. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రెస్ క్లబ్ కార్యదర్శి తిరుమలాచారి, జర్నలిస్టులు జె.మధుకర్, ఏ.సురేష్, జమీల్, జి.శ్రీనివాస్, చిరంజీవి, షఫీఉల్లా, ఇసాక్, బి.కిరణ్, పి.రాజశేఖర్, పి.సంతోష్, లక్ష్మణ్, కృష్ణంరాజు గౌడ్, శ్రీకాంత్, విష్ణు గౌడ్, అనిల్, నాగేందర్, అవినాష్, సమీర్, రాజు, జె.రాజు పాల్గొన్నారు.

## పశుమాంసం పట్టివేత



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని తర్లపాడ్ గ్రామం మీదుగా ఆటోలో తరలిస్తున్న పశుమాంసాన్ని ఆదివారం భజరంగ్ దళ్ నాయకులు,కార్యకర్తలు పట్టుకున్నారు.కడెం మండల కేంద్రం నుంచే పశు మాంసాన్ని ఆటోలో తీసుకువస్తున్నట్లు తమకు సమాచారం అందడంతో ఆటోను పట్టుకుని పోలీసులకు సమాచారం అందించామని భజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ కాసవేణి ప్రణయ్ అన్నారు.కడెం మండల కేంద్రంలో గల ఆరు నెలలుగా ఆవులను వధిస్తూ ఆ మాంసాని వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపించారు.ఘటన స్థలానికి ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ చేరుకుని వెటన్నరీ ఇన్చార్జి మండల అధికారిని సౌందర్యతో పోస్టుమార్టం నిర్వహించారు.పట్టుకున్న పశుమాంసాన్ని పరిశీలించి ఆ శాంపిళ్ళను సేకరించి ల్యాబ్ పంపారు. ఆటోను సీజ్ చేయడంతో పాటు ఆటో డ్రైవర్ మహమూద్ పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు.బిజేపి సీనియర్ నాయకులు పడాల రాజశేఖర్,హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు మంత్రరాజం సురేష్,భూమేష్,ప్రణీత్,ప్రతాప్,శ్రీకాంత్,సాయి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి కాలువ ద్వారా నీటి విడుదలకు కృషి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** శ్రీరామ్ సాగర్ జలాశయం పరిధిలోని సరస్వతి కాలువ కింద ఉన్న రైతులకు సాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కృషి చేస్తుందన్నారు.పంటలకు నీరందక మొక్కజొన్న,వరి పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆయన దృష్టికి తీసుకొచ్చారని,రైతుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వెంటనే హైదరాబాద్‌లోని ఇరిగేషన్ ఈఎన్‌సీతో మాట్లాడి,రైతుల సమస్యను వివరించి,సాగునీరు విడుదల చేసి వారికి ఆదుకోవాలని కోరారు.దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించినట్లు,సోమవారం లోగా నీటి విడుదలకు సంబంధించిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.నీటి విడుదలైన తర్వాత రైతులు సకాలంలో నీటిని సద్వినియోగం చేసుకొని తమ పంటలను కాపాడుకోవాలని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సూచించారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు.

## జనహిత పాదయాత్రలో ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పాదయాత్ర కొనసాగుతుంది. ఇందులో భాగంగా ఆదివారం జగిత్యాల జిల్లా ఆర్మూర్ మండలం ఆలూరు గ్రామంలో ఉదయం 6 గం.లకు నిర్వహజంచిన ప్రభాత్‌పేరీ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఆలూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రమదాన కార్యక్రమంలో పాల్గొని పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు, చెత్తా చెదారాన్ని శుభ్రం చేశారు.

## సిఆర్‌టి ఫలితాలు విడుదల

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో కాంట్రాక్టు రిసోర్స్ టీచర్ల నియామకానికి నిర్వహించిన పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 1137 మంది అభ్యర్థులు పరీక్ష రాసినట్లు పేర్కొన్నారు. ఫలితాలు ఆన్‌లైన్‌లోను, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలోనూ అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థులు తమ మార్కులను పరిశీలించుకోవాలని సూచించారు. 80 మార్కులకు నిర్వహించిన పరీక్ష ఆధారంగా ఈ ఫలితాలు విడుదల చేయగా, మిగతా 20 మార్కులు టెట్ ఆధారంగా తీసుకునేలా ప్రక్రియ ఉండనున్నట్లు వివరించారు. త్వరలో 1:3 నిష్పత్తిలో కౌన్సిలింగ్ నిర్వహించి, అభ్యర్థుల డెమో ప్రదర్శన ద్వారా తుది ఎంపిక జరగనుందని డిటిడిఓ వెల్లడించారు.

## 30 వసంతాల శ్రీ భగత్ సింగ్ విద్యామందిర్ పాఠశాల చరిత్ర



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** స్వతంత్ర సమరయోధుడు అమరజీవి శ్రీ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో కీర్తి శేషులు వానమామలై సత్య నారాయణ చారి శ్రీరాంపూర్ ప్రాంతంలో 1983లో సింగరేణి బొగ్గుగని ప్రాంతంలో శ్రీ భగత్ సింగ్ విద్యామందిర్ పాఠశాలను స్థాపించి దాదాపు మూడు దశాబ్దాలు విద్యను అందించి ఎంతో మంది భవిష్యత్తుకు తోడుగా నిలిచారు. ఆదివారం ఆయన జ్ఞాపకార్థం మేడం పద్మజ, వారి కుమారుడు వానమామలై కళాప్రవీణ్, కూతురు వైజయంతి మాల ఆధ్వర్యంలో శ్రీరాంపూర్‌లోని సంత నుండి విద్యా మందిర్ పాఠశాల వరకు విద్యార్థుల సమక్షంలో ర్యాలీని నిర్వహించారు. సింగరేణి ప్రాంతంలోని ప్రజల పిల్లలకు విద్యను అందించి, వారి భవిష్యత్తు కోసం, అశేష సేవలను అందించిన పెద్ద సార్ తో విద్యార్థులకు ఉన్న అనుబంధాలకు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో విజేందర్ రెడ్డి,బి. శ్రీనివాస్,ఎం. రాజేంద్రపాణి, డి.రమేష్, కేదారి,బాలాజీ పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన వారోత్సవాలు

నిత్యం నిఘాలో పోలీస్ శాఖ
అటవీ గ్రామాలలో సోదాలు
ఊపిరి పీల్చుకున్న ఏజెన్సీ



**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో జూలై 28 నుండి ఆగష్టు 3 వరకు మావోయిస్టు ల వారోత్సవాలా సంస్మరణ సభలు జరుపుకోవాలని మావోయిస్టు కేంద్ర కమిటీ పిలుపునిచ్చిన నేపథ్యంలో అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు టెన్షన్ తో భయందోలనలకు గురైయ్యారు ఒక పక్కా కర్రే గుట్టల్లో ఆపరేషన్ కగార్ పేరుతొ వందలాది మంది మావోయిస్టు నాయకులంతా ఎన్కౌంటర్లలో మృతి చెందుతుంటే మరో పక్కా మావోయిస్టు లు గుట్టకు ఒక్కలు పుట్టకు ఒక్కలు ఉండి మావోయిస్టు క్యాడారంతా పార్టీని ఏవిధంగా కాపాడుకోవాలని చూసుకుంటూ మరో పక్కా మావోయిస్టు పార్టీ విప్లవ ఉద్యమంలో ఊపిరి వదిలిన నాయకులకు ప్రతి సంవత్సరం జరుపుకునే వారోత్సవాలా సంస్మరణ సభలు జరుపుకోవాలని పిలుపు నివ్వడంతో మండలంలో ఎలాంటి వాతావరణం ఉంటుందో అని హై టెన్షన్‌తో నాయకులు ప్రజలు భయందొనలకు గురైనారు.

**అప్రమత్తం చేసిన పోలీస్ శాఖ:** మండలంలో స్థానిక ఎస్ఐ టీవిఅర్ సూరి ఆధ్వర్యంలో జూలై 28 నుండి ఆగష్టు 3 వరకు మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో మండల పరిధిలో పోలీస్ యత్రాంగం అప్రమత్తం అయి ఛత్తిష్ ఘడ్ సరిహద్దు గోదావరి పరివాహక ప్రాంతం పై ఎస్ఐ సూరి జిల్లా అధికారులు ఆదేశాల మేరకు ప్రత్యేక దృష్టి పెట్టి అటవీ గ్రామాలలో గుత్తికొయగూడెంలో ప్రతి రోజు కుబీంగ్ సోదాలు చేస్తూ గూడెంలోకి కొత్త వ్యక్తులు రాకుండా నిర్మలించి ఎవ్వరైనా కొత్త వ్యక్తులకు ఆశ్రమం కల్పిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే కమలాపురం కోమటిపెల్లి తిమ్మంపేట క్రాస్ రోడ్డు బ్రాహ్మణపెల్లి చెకపోస్ట్ వద్దా నిత్యం నిఘాతో వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేయడం గోదావరి నది కమలాపురం మంగపేట మల్లూరు వద్దా పెర్రి పాయింట్స్ పెట్టి పర్యవేక్షణ చేయడం మావోయిస్టు లు వారోత్సవాలు జరుపుకోండి అని ఇచ్చిన పిలుపు మేరకు సభలు సమావేశాలు సంస్మరణాలు జరుగకుండా మండలంలో ఎలాంటి దుశ్చర్యలకు ఆగహిత్యలకు పాల్పడకుండా నిరోదించగలిగారు మండలంలో రాజకీయ నాయకులు ప్రజలు పోలీస్ సేవలు భేష్ అని కొనియాడారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**ప్రమాదవశాత్తు మరణించిన ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యునికి 75 వేల ఆర్థిక సహాయం అందజేసినట్టు ఆకుల సాంబయ్య తెలియజేశారుమానుకోట పట్టణానికి చెందిన తెలబోయిన లక్ష్మయ్య (51) గత వారం ప్రమాదవశాత్తు మృతి చెందగా వారి కుటుంబానికి తోటి ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు 75 వేల రూపాయలు సేకరించి లక్ష్మయ్య కుమారుడు యువతేజ్( బిట్టు) కి అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆకుల శంభయ్యమాట్లాడుతూలక్ష్మయ్య ప్రమాదవశాత్తు ఆకస్మికంగా మరణించడం తో కుటుంబం తీవ్ర ఇబ్బందులోకి వెళ్లగా పిల్లవాని చదువు నిమిత్తం సభ్యులందరూ మానవతా దృకృథంతో తమ సాటి వాకర్ కి తమ వంతు సహాయం చేయడం నిజంగా అభినందనీయమని అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి, సామ గోవర్ధన్పాల్గొన్నారు.

## స్నేహానికి నిర్వచనం కృష్ణ కుచేలులు

**ప్రజాపక్షం/నెక్కొండ:**నిజమైన స్నేహానికి మనందరికీ నిర్వచనం శ్రీకృష్ణ భగవానుడు, కుచేలుడు, వారి స్నేహం మన పాఠ్యపుస్తకాల్లో చదివే ఉన్నాం. అనురాగాన్ని పంచేది అపన్న హస్తమై నిలిచేది మనసుకు నచ్చింది. మాటలకు సరిపోనిది నిజమైన స్నేహబంధం. నా స్నేహితులను నేను వదలను నా స్నేహితులు నన్ను వదలకూడదు అనే భావనతో ఎలాంటి కల్మషం లేకుండా చేసేది స్నేహం. కలిసి పుట్టలేదు కలిసి బ్రతకలేదు రక్తబంధం అంతకన్నా కాదు కానీ స్నేహబంధం చాలా గొప్పది. ఏనాడు తారతమ్య భేదాలు చూపని అపురూప బంధమే నిజమైన స్నేహం, స్నేహితుడు పక్కనుంటే వెయ్యి ఏనుగుల బలం ఉన్నట్టే, మనకు మనముగా ఉండే చోటు కష్టాలన్నీ నవ్వులుగా బాధలన్నీ బలహీనంగా ఇబ్బందులన్నీ తేలికగా తిట్లని దీవెనలుగా చాణిక్యుడు లాంటి సలహాలు ఇచ్చే, అనిపించే ఒకే ఒకచోటుస్నేహితులకాడఅదేనిజమైనఆస్తి మనకు.

## ఎన్నికల హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ

బిఆర్ఎస్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు
మహ్మద్ ఖాసీం



**ప్రజాపక్షం/గూడూరు:**గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలు ఇప్పటివరకు పూర్తి స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని ఇందిరమ్మ ఇండ్ల పేరుతో గూడూరు మండల కేంద్రంలోని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకలు భారీ దోపిడీకీ పాల్పడుతున్నారని బిఆర్ఎస్ మహబూబాబాద్ జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఖాసీం ఆరోపించారు.గూడూరు మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ అధికారంలోకీ వచ్చిన తర్వాత 100 రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మహిళలకు 2500 ఇచ్చిన జాడలేదని నిరుద్యోగులకు యువ వికాసం పేరిట ఇంతవరకు రూపాయి కూడా ఇవ్వలేదని ఆయన అన్నారు.ఈమధ్య కాలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకలు ఇందిరమ్మ కమిటీ మెంబర్లుగా చెప్పుకుంటూ ఎవరికైతే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయోవారు డబ్బులు ఇస్తే తప్ప వారికి మ్జూరు పత్రాలు ఇవ్వమని దోపిడి చేస్తున్నారని ఈవిషయం గత వారం అబ్దిదారుడు అడిషనల్ కలెక్టర్ కూడా మన ఆధ్వర్యంలో వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రేషన్ కార్డులో పైతం పేర్లు ఎక్కాలన్న కోత్త కార్డులు రావాన్నా ఐదు వేల నుండి పది వేల రూపాయలు ఒక్కొక్క వ్యక్తి దగ్గర వసూలు చేస్తున్నారని ఇలా భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకలు సోమ్ము చేస్కుంటూన్నారని ఆయన ఆరోపించారు.అధికారంలోకి వస్తే ప్రజలకు మేము మేలు చేస్తామని నమ్మబలికి తీరా అధికారంలోకి వచ్చినాక అవినీతికి పాల్పడుతూ ప్రజలను దోచుకుంటూన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకలు ప్రజలకు సేవచేసే ఆలోచన లేదుగాని అవినీతీ మార్గంలో సోమ్ము కూడా పెట్టుకోవాలని ఒకేఆలోచన ఉందని ప్రజలు దీనిని గమనిస్తున్నారని రానున్న పంచాయితీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. నాయకులు చిదురు వెంకన్న అర్రే వీరన్న నూకల సురేందకర్ కటార్‌సింగ్ వేణుమాధవరెడ్డి భూక్య సురేష్ బొడ ఎల్లయ్య ఏదునూరి వెంకన్న నవీన్ పాల్గోన్నారు

## నకిలీ ఎరువులు, విత్తనాలతో నష్టపోతున రైతు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**నకిలీ ఎరువులు,విత్తనాలతో రైతులు నష్టపోతున్నారని,రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని మండల వ్యాప్తంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.దీనికి తోడు అధికారుల పర్యవేక్షణ లేక నకిలీతో రైతులను కొందరు వ్యాపారులు దగా చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత కొంత కాలంగా వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో పాటు గిట్టుబాటు ధర లభించక అన్ని విధాలుగా నష్టపోతున్న రైతుకు నకిలీతో మరింత నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతుల పరిస్థితులను ఆసరాగా చేసుకున్న కొందరు వ్యాపారులు బిల్లులు లేకుండా నకిలీ విత్తనాలు,ఎరువులను అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే మండలంలోని ఓ గ్రామ ఎరువుల దుకాణంలో కొన్న మందును పిచికారి చేసిన రైతు పంట పాడయి ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.దీంతో కొందరు గ్రామస్థులు రైతుకు ఎరువుల దుకాణం యజమానికి మధ్యర్తిత్వం వహించి నష్ట పరిహారం అందించే విధంగా ఒప్పందం కుదిర్చినట్లు సమాచారం.గతంలో ఎరువులు అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు వాహనాన్ని పోలీస్టేషన్‌కు తరలించగా విచారణ చేసట్టిన వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ఆరోపణలు ఉన్నాయి. ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు చేయాలనే సంకల్పానికి తూట్లు పొడిచే విధంగా అధికారుల తీరు ఉందని రైతుల్లో అనేక రకాల ఆరోపణలు ఉన్నాయి.

## ధర్నాను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** యూఎస్‌పిఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యల పరిశ్కారానికి ఈ నెల 5వ తేదిన జిల్లా కేంద్రంలో నిర్వమించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల డిటిఎఫ్ అధ్యక్ష కార్యదర్లు మద్క మధు,కొత్తపల్లి సారంగపాణి ఆదివారం ప్రకటనలో కోరారు.తమ సమస్యల పరిశ్కారానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు.

## అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనులు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** హసన్‌పర్తి మండల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా జయగిరి, లక్నవరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు, గ్రావెల్ రోడ్డు, మట్టి రోడ్డు పోసినట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని జయగిరి గ్రామంలోని లక్నవరం రోడ్డు పోయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన రేణికుంట్ల పవిత్ర మహేష్ ఇంటి వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులు ముగ్గుపోసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆత్మకూరు మార్కెట్ వైస్ ఛైర్మన్ తంగళ్లపల్లి తిరుపతి, జయగిరి గ్రామాధ్యక్షుడు రామంచ ప్రభాకర్, ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్ పల్లె దయాకర్, మాజీ ఎంపపీటీసీ రేణికుంట్ల పరమేశ్వరి అశోక్, హసన్‌పర్తి మండల నాయకులు సందరాజు, సంతోష్, జయగిరి గ్రామ ఉపాధ్యక్షుడు కాసరబోయిన సుభాష్, ప్రధాన కార్యదర్శి జనగాని సంతోష్, ఎసీ సెల్ అధ్యక్షుడు రేణికుంట్ల ప్రవీణ్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు గొర్రె సతీష్, మాజీ సర్పంచ్ పిట్టల రామస్వామి ముదిరాజ్, సంఘం మాజీ అధ్యక్షుడు బొజ్జ రాజ్‌కుమమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిట్టల రాజ్‌కుమార్, జనగాని రమేశ్, పోగుల రాజ్‌కుమార్, రేణికుంట్ల ఆనంద్, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** స్థానిక జడ్పీహెచ్ఎస్ జమాండ్లపల్లి హై స్కూల్లో సీనియర్ యోగాసనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక వ్యాపారవేత్త తోట శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యంగా ఉండడమే కాకుండా క్రీడా విభాగంలో పాల్గొనడం వల్ల క్రీడాకారులుగా కూడా ఎదగవచ్చన్నారు. క్రీడతో ఆరోగ్యం ఎక్కువగా కలిగి ఉన్న క్రీడ ఏదైనా ఉందంటే అది యోగానేనన్నారు. అనంతరం జిల్లా స్తాయిలో ఎంపికైన విజేతలుగా నిలిచిన యోగా క్రీడాకారులకు మెడల్స్ అందజేశారు. ఇందులో గెలిచిన విజేతలు ఆగస్టు 7 8 వ తారీకులలో ఆదిలాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు తూనం పుష్పలీల తెలియజేశారు.

## రజిత పథకం అందుకున్న సిఐ రంజిత్ రావు




**ప్రజాపక్షం / శాయంపేట :** వరంగల్ జిల్లా లో జరిగిన రెండవ రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ లో హార్డ్ లైనర్ ట్రోఫి రజిత పథకంను పరకాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ రావు గెలుచుకున్నారు. డీజీపీ జితేందర్, జైళ్ళ డీజీపీ సౌమ్య మిశ్ర, ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, వరంగల్ సీపీ సన్ ప్రీత్, డీసీపీల చేతుల మీదుగా రజిత పథకాన్ని అందుకున్నారు.